మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 22 మే 2024 పేజీలు 8

రైతులకు..
# ఇబ్బంది కలిగించవద్దు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు
- చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు చేస్తాం
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాణి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వలో కొనుగోలుతో పాటు వసతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను సూచించారు గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలన్నారు తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూకంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే

మిగతా 2లో



## ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్
- రెడ్ క్రాస్ విద్యా నిధి నుంచి మెడిసిన్ విద్యార్థులను చెక్కుల పంపిణీ



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రతిభా వంతులైన విద్యార్థులను ప్రోత్సహించాల ని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ బంగ్లా లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ విద్యా నిధి సహకారంతో గాంధీ, కాకతీయ ప్రభుత్వ వైద్య కళాశాలలో యం బి బి ఎస్ తృతీయ చదువుతున్న సి. గోపిక, యం.హరిత లకు ఒక్కొక్కరికి ఒక లక్షా రూపాయల

మిగతా 2లో

ఆధునిక పద్ధతులతో మామిడి రైతులు
## అధిక లాభాలను పొందాలి

- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మామిడి రైతులు ఆధునిక పద్ధతులతో మామిడి పండ్లను ఎగుమతులు చేసి, మంచి సాగుపద్ధతులు పాటించి మరింత దిగుబడితోపాటు నాణ్యమైన పండ్ల ఉత్పత్తులతో మామిడి రైతులు అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగులో యాజమాన్య పద్ధతులతో మామిడి ఎగుమతులు అధిక లాభాలపై జిల్లా రైతులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ప్రాంతం అన్ని పంటల సాగుకు అనుకూలమని రైతులు ఉద్యాన, మామిడి పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదుగాలన్నారు. కొల్లాపూర్ మామిడి కి ప్రపంచ దేశాల్లోనే మంచి గుర్తింపు ఉందని, అందుకు అనుగుణంగా రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మార్కెట్ కి అనుగుణంగా ఉత్పత్తులు చేసి అధిక లాభాలు గడించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగుకై అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 14,419 మంది రైతులు 33వేల 523 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటలు సాగు చేస్తున్నారన్నారు.జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైతుల నుండి మామిడికాయలు కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతులు చేస్తూ లాభదాయకమైన మార్కెట్లను నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కొల్లాపూర్ పరిసరాల్లో పండుతున్న మామిడి కాయలు మంచి రుచికరంగా విదేశాలకు ఎగుమతి చేసే విధంగా ఉంటుందన్నారు.అందుకు రైతులు అధునాతన మార్కెట్ పద్ధతుల మెలకువలను పాటిస్తూ దేశ విదేశాలకు జిల్లా నుండి మామిడిని ఎగుమతి చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు.రైతులు పంట సాగు తో పాటు మార్కెట్ మెళు కువలను పాటించడం అతి ముఖ్యమన్నారు. జిల్లాలో ఉద్యాన

2లో

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిర్ణీత గడువులోగా వరి ధాన్యం కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం మిల్లులకు తరలించాలని సూచించారు. మంగళవారం పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్ష సూచనల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. గన్నీబ్యాగులు, లారీల కొరత లేకుండా చూడాలన్నారు. కేంద్రాలకు రైతులు తెచ్చిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబు ఎంట్రీ పూర్తి చేసి, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు తరలించిన ధాన్యం వివరాలు, ఇంకా ఉన్న నిల్వల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### - సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా అందజేయాలి

పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం పెబ్బేరు మండలం రంగాపురం శివారులో ని అయ్యప్ప రైస్ మిల్ ను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని వేగంగా అందించాలని ఆదేశించారు.

### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక సందర్శన

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు, ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్‌లో పరీక్షలు చేసిన అనంతరం ప్రింటెడ్ రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సౌకర్యాల గురించి సూపరింటెండెంట్‌తో ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడం కోసం అవసరమయ్యే పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, ఆర్.ఐరాఘవేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ రావు, సీనియర్ ఆర్. ఎం. ఓ డాక్టర్ రవి శంకర్, ఆర్. ఎం. ఓ డాక్టర్ ప్రభాకర్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగించవద్దు

(మొదటిపేజీ తరువాయి)

చట్టాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ తహసిల్దార్ రాజు నాయక్. వ్యవసాయ అధికారి సిద్ధార్థ. ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## అధిక లాభాలను పొందాలి

(మొదటిపేజీ తరువాయి)




పంటలపై అధికారులు కల్పిస్తున్న అవగాహనాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంటల దిగుబడులతోపాటు అధిక లాభాల మార్కెటింగ్ మెలుకువలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఉద్యాన అధికారులు శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను అమలు చేసినప్పుడు అధిక దిగుబడితో పాటు రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. మామిడి రైతుకు మంచి దిగుబడులతోపాటు నాణ్యమైన పండ్లను ఎలా ఎగుమతులు చేసి అధిక లాభాలు గడించాలి అనే విషయం పై ఉద్యానవన శాఖ అధికారులు మామిడి రైతులకు ఈ అవగాహన సదస్సులో అవగాహన కల్పించారు. అనంతరం ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించిన అధికారులను జిల్లాకలెక్టర్ శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ మామిడి రైతుల సదస్సులో రాష్ట్ర ఉద్యాన శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ ప్రేమ్ సింగ్, నాబార్డ్ ఏజీఎంఆర్పి నాయుడు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బి చక్రపాణి, వనపర్తి జిల్లా ఉద్యాన శాఖ అధికారి, సురేష్, వికారాబాద్ ఉద్యాన అధికారి కమల, రాష్ట్ర ఉద్యాన శాఖ అధికారి మహేష్, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, డిఆర్‌డిఓ చిన్న ఓబులేష్, ఎల్‌డిఎండి కౌశల్ కిషోర్ పాండే, కె.వి.కె పాలెం ఉద్యాన శాస్త్రవేత్త ఆదిశంకర్, ఉద్యాన శాఖ కొల్లాపూర్ అధికారి ఎం.లక్ష్మణ్, కల్వకుర్తి ఉద్యాన శాఖ అధికారి ఇమ్రాన్, మామిడి రైతులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి

(మొదటిపేజీ తరువాయి)

వంతున రెండు లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ అందజేశారు. నీట్ - 2021 లో ఉత్తమ ర్యాంక్ ను సాధించి పేదరికం కారణంగా యం బి బి ఎస్ విద్యను అభ్య సించలేని పరిస్థితుల్లో రెడ్ క్రాస్ విద్యా నిధిని ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం అభినంద నీయమని కలెక్టర్ అన్నారు. రెడ్ క్రాస్ విద్యా నిధి సహకారంతో మెడిసిన్ ద్వితీయ సంవత్సరంలో 71శాతం మార్కులతో గోపిక, 65 శాతం మార్కులతో హరిత లు ఉత్తీర్ణత ను సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇరువురు విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ విద్యా నిధి నుంచి యంబిబిఎస్ చదువుతున్న నలుగురు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సాహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి ఎస్.జగపతి రావు, యం సి మెంబర్ , యూత్ రెడ్ సమన్వయ కర్త బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, మేనేజర్ నరసింహా పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కావలి కురుమయ్య అదృశ్యమైనట్లు భార్య కావలి నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కావలి కురుమయ్య మేస్త్రి పని చేస్తూ ఉండేవాడని జూలై 2021న ఇంట్లో ఎవరు లేని సమయంలో బయటికి వెళ్లిపోయాడని ఎంతో వెతికిన దొరకలేదని అయితే గతంలో కూడా ఇలాగే ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి వచ్చాడని అదే విధంగానే మళ్లీ వస్తాడేమో అని ఎదురు చూశామని తిరిగి రాకపోయేసరికి పోలీస్ స్టేషన్లో భార్య కావాలి నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ కేంచమ్మ,కరెమ్మ దేవాలయం బోనాలు ఉత్సవాలు





**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ కేంద్రంలో కేశనగర్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కేంచమ్మ దేవాలయం మరియు కర్రెమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారికి భక్తులు కుటుంబాలతో కలిసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అంతకు ముందు కేంచమ్మ అమ్మవారికి కలిశములో నది జలాలూ తీసుకువచ్చి డప్పు వాయిద్యాలతో ఊరేగించి కేంచమ్మ అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది.ధూపా దీప నైవేద్యాలతో అమ్మవారికి భక్తులు ముడుపులు చెల్లించుకున్నారు.అమ్మవారి ఆశిస్సులు భక్తులపై ఉండాలని ఈ వర్షాకాలం వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండలని కోరుకున్నారు.ఆలయ చరిత్ర ను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు జుట్ల నర్సప్ప, జుట్ల తోక హనుమంతు,చిన్నన్న,జుట్ల వెంకటప్ప, జగదీష్,గుడిసె నర్సిములు, వివరించారు.అమ్మవారి ప్రతిష్టను గత వంద సంవత్సరాల క్రితం కుల పెద్దలు ప్రతిష్టించి ఇక్కడి ప్రజలకు అండదండలు గా ఉన్నారని ఆమె ఆశీస్సులతో నేటికి కేషవనగర్ లో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని తెలియజేశారు.బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజర్రై ప్రత్యేక పూజలు నిర్వహించారు.బి.ఆర్.యస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా,బిజెపి పార్టీ రాష్ట్ర సంపర్క్ అభియాన్ ఛైర్మెన్ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్,వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,బి.ఆర్.యస్,పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,సీనియర్ నాయకులు జుట్ల శంకర్,తెలుగుదేశం పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి బి.ఆర్.యస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్,కాంగ్రెస్ నాయకులు అమర్ ,వాకిటి శ్యామ్,వాకిటి కిష్టప్ప ,బోయా నర్సిములు,మూడవ వార్డు కౌన్సిర్ జగ్గలి రాములు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జుట్ల సూదర్శన్,తదితరులు హాజరు అయ్యి పూజలు నిర్వహించారు.

# బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై సంబంధిత శాఖలఅధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయిలో కళాజాత బృందాల ద్వారా ప్రత్యేక పాటలతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కమిటీల (వీసీపీసీ ) సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. బాల్య వివాహలకు సంబంధించిన ఘటనలు ఏవైనా ముందుగా దృష్టికి వస్తే వాటిని అరికట్టి బాలికలను ప్రత్యేక షెల్టర్ కు తరలించే ఏర్పాట్లు చేయాలని, అదే విధంగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి బాయి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ శ్రీనివాసులు, సీ.డి.పీ. ఓ, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్లపై సమగ్ర విచారణ జరిపించండి

### - తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** డబుల్ బెడ్రూమ్ ఇండ్లపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన వారికి అందించాలని నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ తహసీల్దార్ యాదగిరి కి వినతిపత్రం అందజేసి కోరారు. పట్టణంలోని 5వ వార్డ్ ఇందిరా కాలనీ కి చెందిన పి. జ్యోతి అనే మహిళా డబుల్ అప్లై చేసిన అధికారులు స్పందించట్లేదని అనే అంశం పై ఎం. ఆర్. ఓ యాదగిరి దృష్టికి తీసుకెళ్లారు. డబుల్ బెడ్రూమ్ ఎంపిక విధానం ఎలా జరిగిందనే అంశంపై ఆయన వివరణ కోరారు. డబుల్ బెడ్రూమ్ ఎంపిక సమయంలో నేను లేనని గత తాసీల్దార్ విధుల్లో ఉన్నట్లు తెలిపారు. సాధారణంగా డబుల్ బెడ్రూమ్ దరఖాస్తుపై పత్రిక ప్రకటన ఇస్తామని, అర్హులైన లబ్ధిదారులు అప్లై చేకున్నట్లయితే ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అధికారులు విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు లిస్టు వేసి డీప్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల కోసం ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా ఉండాలని, ఈ అంశంపై 2005 సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం అందజేయాలని ఆయన కోరారు. ప్రస్తుత డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో సరైన లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారో విచారణ జరిపి నిరుపేదలకు నివాసం లేని నిరాశ్రాయులకు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు.

# చనిపోయిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం పరిదిలోని జానంపేట గ్రామానికి చెందిన పెద్ద కురుమన్న మరియు తాటిపాముల గ్రామ నివాసి బండారు ఎర్రగండ్ల బాలస్వామి ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబాలకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ ఆధ్వర్యంలో... జానంపేట విజయ్ కుమార్ రెడ్డి మరియు నరసింహ మరియు తాటిపాముల పలుస రాజా గౌడ్ మరియు అంకె వెంకటయ్య నాయుడు చేతులమీదుగా...ఒక్కొక్కరికి 5000 వేల రూపాయల చొప్పున 10,000 రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, శ్రీ రంగాపూర్ సింగల్ విండో డైరెక్టర్ నరసింహ, విజయ్ కుమార్ రెడ్డి, మరియు తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు, మాజీ సర్పంచ్ బజారయ్య, కురుమయ్య, ఇమ్రాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## నేడు జడ్పి సర్వసభ్య సమావేశం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజా పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లా సాధారణ సర్వ సభ్య సమావేశము 22న ఉదయం 10.30 గంటలకు జి.ప్ర.ప. జోగులాంబ గద్వాల (పాత మండల పరిషత్ భవనము) సమావేశ మందిరములో జడ్పి చైర్ పర్సన్ కె.సరిత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు సకాలములో హాజరు కావాలని కోరారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన కొత్వాల్ హమీద్ కూతురి వివాహానికి తమ వంతు సహాయంగా పెల్లి ఖర్చులకు గాను 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్. ఈ సందర్భంగా పెల్లికూతురు తల్లిదండ్రులు షేక్ అబ్దుల్ జాగీర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కిష్టన్న, కురువ రవి, నీలి ఆంజనేయులు, పీ.రాములు, శాంతన్న, మంగలి రాములు, నీలి శ్రీనివాసులు, షబ్బీర్ అలీ, నహీద్, బాబు జాని, అశన్న,ఆంజనేయులు, పొనగంటి క్రిష్ణయ్య, కౌకుంట్ల మండల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు,

## బీచుపల్లిలో దొంగలహల్ చల్



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి పుణ్యక్షేత్రంలో ని ఫంక్షన్ హాల్సు. లాడ్జ్ టార్గెట్‌గా పెట్టుకున్న దొంగలు ఫంక్షన్ హాల్లో మధ్య రాత్రి రెండు గంటల సమయంలో హైదరాబాద్ కు చెందిన కిరణ్ కుటుంబ సభ్యులు అమ్మ జానక మ్మ ప్రవేట్ లాడ్జ్ రూమ్ తీసుకొని పడుకోగా గుర్తు తెలియని వ్యక్తులు వారి రూములోకి ప్రవేశించి వారి యొక్క మొబైల్స్ దొంగలించారని తెలియజేశారు దీనిపైన యజమాన్యాన్ని మీ నిర్లక్ష్యం వల్లనే ఈ విధంగా జరిగింది మీరు సెక్యూరిటీ లేదు గేట్లు కూడా క్లోజ్ చేయలేదు వేలకు వేల రూపాయలు మీరు వసూలు చేస్తున్నారు కానీ ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించడం కరెక్ట్ కాదు అని అక్కడ ఉన్న ఇన్చార్జితో నీ వారు ప్రశ్నించగా ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదు మేము సిసి టీవీ ఫుటేజీలు పరిశీలించి పోలీసు వారికి తెలియజేస్తాము మీరు కూడా కేసు పెట్టండి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలియజేశారు తదుపరి కిరణ్ వెళ్లి పోలీసులను దగ్గర సమాచారం ఇచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. స్థానిక ఎస్సై వీటి పైన స్పందించి సీసీటీవీ ఫుటేజ్ లు పరిశీలించి దొంగలను పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని డీఎస్పీ ఎన్ లింగయ్య జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. జూన్ 08వ తేదీ వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుంది కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పీ తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని, కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్‌కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని తప్పక సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ తెలిపారు.

# కులగణన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

## - బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు డిమాండ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** త్వరలో జరుగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వం కుల గణన జరిపిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు డిమాండ్ చేశాడు. మంగళవారం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేడు కుల గణన ఊసే ఎత్తకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని చూడడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయాన్ని చేస్తామని ప్రకటించి.. కర్ణాటక ముఖ్యమంత్రి బీసీల ముద్దుబిడ్డ సిద్ధరామయ్య తో తెలంగాణ గడ్డమీద ప్రకటన చేయించి బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుల గణన ఊసే ఎత్తకుండా... స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతిని అవలంబిస్తూ బీసీలకు అన్యాయం చేయాలని భావిస్తే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సంగెం సూర్యా రావు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దృష్టిలో సామాజిక న్యాయం అంటే ఇతర పార్టీల నుంచి వచ్చిన రెడ్లకు పదవులు కాంట్రాక్టులు ఇవ్వడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నిస్తూ జితేందర్ రెడ్డి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేకుండానే క్యాబినెట్ హొదా కల్పించడం చిన్నారెడ్డి ప్రత్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేయలేనని చేతులెత్తేసిన ఆయనకు పదవి ఇచ్చి గౌరవించడం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్ బీసీ నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే వారికి కనీసం మర్యాద కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడాల శ్రీనివాస్ సాగర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ , ఆరెకటిక సంఘం జిల్లా నాయకుడు శ్రీనివాస్, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ శేఖర్, బీసీ సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసిలు అందించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ వెంకట్రాములు లకు 2.50.000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు, కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన వంశీ తండ్రి నగేష్ లకు 1.65.000/- ఒక లక్ష అరవై ఐదు వేల రూపాయల ఎల్ ఓ సి లను జెడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వైద్య సేవలకుగాను ఇబ్బంది లేకుండా వైద్యం అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయం క్రింద ఎల్‌ఓసీ అందజేస్తుందని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, నాగ శంకర్, ఎంపిటిసి మహేష్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు,డి.ఆర్.శ్రీధర్, చింతలన్న, కరాటే సత్యం, జహంగీర్, అశోక్, శివ తదితరులు ఉన్నారు.

## నిరుపేద బీద కుటుంబాలకు అండగా నిలుస్తున్న జీకే అర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ ఈశ్వరయ్య అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి మరణించడం జరిగింది. ఆయనకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. నిరుపేదలైన కారణంగా కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్ జి.కే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా. తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అనునిత్యం మన మధ్య ఉంటారని ఎలాంటి సమస్య అయినా అవలీలగా పరిష్కరించే ఎమ్మెల్యే మనకు దొరకడం మన అదృష్టం కాబట్టి ఇలాంటి సమస్య ఉన్న మన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మనోధైర్యాన్ని కల్పించి తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తము దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ .? 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్. ఒన్నడి రాజు పసుపుల ఆంజనేయులు శేఖర్ గద్మలి రాజేందర్ చందు గౌడ్ గోవు కథలయ్య తాడికొండ ఆంజనేయులు తాటికొండ లాలు .వడ్డే వెంకటయ్య ఇరగోటి రాజు .హరిజన్ జెట్టి హరిజన్ శంకరయ్య హరిజన్ తునకల బాలయ్య హరిజన్ రాజన్న .వడ్డే మోహన్ కటిక అబ్దుల్ జి శ్రీను.పాశం శ్రీను.మహమ్మద్ చిన్న కాజా మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## రహదారి చిత్తడి, వాహనదారుల ఇక్కట్లు





**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలో నాగపూర్ గ్రామంలో ఉన్న ప్రధాన రహదారి వెంట బ స్టాండ్ ప్రాంతంలోని ఇండ్ల నుండి ఎల్లపుడూ మురికి (మోరి) నీరు ప్రవహిస్తూ చిత్తడి గా ఉంటుంది. వాహనదారులు వాహనాలు వెళ్ళడానికి కష్టం గా మారి ద్విచక్ర వాహనలు జరిపడటం వంటి ఇబ్బందులకు గురవుతున్నారు ,పాదచారులు నడవడానికి వీలులేకుండా ఉన్నది.అది రహదారి కానీ చూడడానికి మురికి కూపం వలె కనిపిస్తుంది. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రం నుండి కొడైర్ మండల కేంద్రానికి వెళ్లు ప్రధాన రహదారి కావడం తో ప్రతి నిత్యం ఇటు నుంచి అటు,అటు నుంచి ఇటు చాలా వాహనాలు రకపోక లు సాగిస్తాయి,ప్రస్తుత వేసవి కాలంలోనే ఇలా ఉంటే రానున్న వర్ష కాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అని వాహనదారులు ,పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై గ్రామ పంచాయతీ సిబ్బందిని సంప్రదించగా ఆ ప్రాంతం లోని ఇండ్ల వారికి ఎన్ని సార్లు చెప్పినా వారు మారటం లేదు,అలాగే ఉదయం సమయంలో వచ్చే కుళాయి నీరు కూడా వారు రహదారి పైకి వదులుతున్నారు అని తెలిపారు. సమీప ఇండ్ల వారిని, గ్రామస్థుల ను అడుగగా ఆ ప్రాంతంలో ఇండ్ల నుంచి వెళ్లు మురికి (వ్యర్థ) నీటి (మోరి) కాలువలు లేకపోవడం వల్లే ఆ నీరు రహదారి పైకి వస్తుంది అని ఇక్కడ మురికి(వ్యర్థ) నీటి (మోరి) కాలువలు ఏర్పాటు చేయాలి అని అంటున్నారు

# మధ్యలోనే నిలిపివేసిన బిడ్జి నిర్మాణ పనులతో అవస్థలు

**- త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేయాలి**

**- బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం**



**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల నుండి అప్పాయిపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపి వేయడం వల్ల వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారని, బిడ్జీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మండల బిజెపి అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం డిమాండ్ చేశారు. మంగళవారం లింగాల శివారులో అపాయిపల్లి గ్రామంకు వెళ్లే ప్రధాన రహదారిపై చెపట్టిన బిడ్జీ నిర్మాణ పనులను బిజేపి మండల అధ్యక్షులు సలేశ్వరం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొన్ని రోజుల్లో వర్ష కాలం రాబొవుతున్నదని ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు వాహన దారులు ఇబ్బంది గురి కావాల్సి వస్తుందని వాపోయారు. ఇక్కడ వర్ష కాలం లో భారీఎత్తున రహదారి మీదుగా ఆలుగు పరుతుండేదని,దిన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తుచేశారు. కానీ తీరా చూస్తే కాంట్రాక్టర్ కొంతమేర పనులను చేపట్టి ఏ కారణం చేతనో మధ్యలోనే బీడ్జి పనులు నిలిపివేశారు. అర్ అండ్ బి అధికారులూ, పంచాయతీరాజ్ అధికారులు దృష్టి సారించి నిలిచిపోయిన బ్రిడ్జి పనులు కొనసాగించి త్వరగా పనులు పూర్తి అయ్యేవింగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మేఘాన్న అభయ హస్తం ద్వారా ఆర్థిక సాయం



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తలుపునూరు గ్రామానికి చెందిన పిట్టల బీసయ్య సోమవారం విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది. ఇట్టి విషయం ఉమ్మడి గోపాల్పేట్ రేవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు పోలికపహాడ్ మాజీ సర్పంచ్ మంద సత్యశీల రెడ్డికి తెలుపగా, ఆయన వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా, వెంటనే ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి మేఘాన్న అభయ హస్తం ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వాటిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిసయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దకురుమతి రెడ్డి, గోవర్ధన్, బాలరాజు, బాలయ్య, కురుమూర్తి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి బాల్య మిత్రులు చేయూత

**- 27 వేలు ఆర్థిక సాయం అందజేత**



**వెల్దండ.** మండల పరిధిలోని కొొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేష్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మహేష్ కుటుంబానికి పదో తరగతి బాల్య మిత్రులు చేయుతనదించారు. మంగళ వారం కొట్ర గ్రామంలో మహేష్ కుటుంబాన్ని పరామర్శించి,క్లాస్ మేట్స్ అందరూ కలిసి పోగు చేసిన రూ .27వేలు నగదు ను భార్య స్వప్న కి అందజేసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి బాల్య మిత్రులు మట్ట చంద్రకాంత్. కొండల్ యాదవ్, సాయి బాబు,గణేష్ గౌడ్, వెంకటేష్, రాఘవేందర్, ప్రవీణ్ కుటుంబ సభ్యులు రిషి. వర్ధన్. జ్ఞానేశ్వర్ ఉన్నారు

# రేపే శ్రీశ్రీశ్రీ సద్గురు అలిపీరా సాహెబ్ స్వామి ఉరుసు మహోత్సవం





**ఐజ మేజర్‌న్యూస్:** ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ అల్లిపీరా స్వాములవారి ఉరుసు మహోత్సవ కార్యక్రమం మే 23 గురువారం నిర్వహిస్తున్నట్లు గుడికల్ దర్గా ట్రస్ట్ నెంబర్ శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పాత బస్టాండ్ లో గుడికల్లు భక్తాదులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 మే 23వ తేదీ గురువారం శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్లు అల్లిపీరా స్వాములవారి గంధ మహోత్సవ కార్యక్రమం, 24వ తేదీ ఉరుసు మహోత్సవం ఘనంగా జరుగుతుందన్నారు. ఎమ్మిగనూర్ మండలం గుడికల్ గ్రామంలో ఉర్సు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాదులు, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని నెరవేర్చాలని తెలిపారు. దేశంలో కులమతాలు ఎన్ని ఉన్నా సర్వమత సారాంశం ఒక్కటే అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు. మనిషి నైతిక విలువలు పెరిగి జాతీయ సమైక్యత భావం కలిగి ఉండాలన్నారు. పిల్లలను చిన్నతనంలోనే దైవచింతనం వైపు మొగ్గుచూపితే వారిఉజ్వల భవిష్యత్తుకు బాటలు సుగమమవుతుందన్నారు. సమాజంలో ప్రజలందరూ హింసను వీడి ఆహింసా మార్గంలో పయనించినప్పుడే దేశంలో శాంతిని నెలకొంటుంది అన్నారు. గురు మార్గంలో నడిచినప్పుడే జన్మకు సార్థకత వస్తుందన్నారు. భగవంతుని గురించి తెలుసుకునేందుకు గురు కృప ఎంతో అవసరం ఆన్నారు. ఈ కార్యక్రమంలో గుడికల్లు స్వాములవారి భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఎంటిఓ.ఆర్ఎస్ఐ శివ శంకర్**



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్‌లో ఎంటిఓ. ఆర్ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంటిఓ. ఆర్ఎస్ఐ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని వాహనానికి జిపిఎస్ కనెక్ట్ చేయడం జరిగిందని వాహనాన్ని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని వాహనాన్ని నిర్మానుష ప్రాంతాలలో, జనసామర్థ్యం గల ప్రదేశాలలో విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం కంప్యూటర్ ఆధారంగా వాహనాల పెట్రోలింగ్ రూట్ మ్యాప్ ను తనిఖీ చేయడం జరుగుతుందని లేని యెడల వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల యెక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేత






**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి 2024 సంవత్సరంలో 9జిపిఎ విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి సి. సాన్విక, కే.సాత్విక, బి. నిషిత, జె.రోజా,బి. రూపిక, బి. ప్రణవ్, జి.హన్సిక, ఎస్.మైత్రి, వి. శ్రీవత్సల్,పి. రాజ్ కుమార్, ఎం. అఖిల్, ఎం. సంజన, ఎం.సాధన వి. రవితేజ,ఇంటర్ 2024 సం.లో 90% ప్రతిభ కనబరచిన విద్యార్థులు. సిద్ధార్థ, కె.నేత్ర, బి. భరత్ కుమార్, కే ఆశ్రిత్ కుమార్, బి.ప్రవళిక,కే. యశ్వంత్, ఓ. కార్తీక్, జి.సిద్ధార్థ, ఎన్.వర్ష ,ఓ.సృజన సుమారు 20 మంది విద్యార్థిని, విద్యార్థులకు మెమొంటో, ప్రశంస పత్రం, బహుమతుల బాలాజీ జనరల్ స్టోర్ తో పాటు మహిళలు ఘనంగా సన్మానం చేశారు,ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లి తండ్రులు ఇలా ప్రోత్సహించడం వలన పిల్లలు చదువులో బాగా రాణించి, ఉన్నత మైన చదువుతో పాటు మన మక్తల్ పేరును నిలబెట్టే సత్తా చాటి, నేటి బాలలే రేపటి పౌరులని పెద్దలు అభివర్ణించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త, బోరిశెట్టి భాస్కర్, మనసాని వెంకటేష్,నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ,కొత్త విజయలక్ష్మి, బోరిశెట్టి పద్మ, పద్మావతి, విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పియు ఇన్చార్జ్ వీసీగా డా:నదీమ్ అహ్మద్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్‌గా ఐఏఎస్ డా:నదీమ్ అహ్మద్‌ను మంగళవారం ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత విసి లక్ష్మీకాంత్ రాథోడ్ పదవీకాలం (3సంవత్సరాలు) మంగళవారంతో ముగిసింది. పాలమూరు విశ్వవిద్యాలయంలోని కార్యకలాపాలు సజావుగా నిర్వహించడానికి ఇన్చార్జ్ వీసీగా నియమిస్తూ మంగళవారం నదీమ్ అహ్మద్‌ను నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.కొత్తవైస్‌ఛాన్సలర్‌నియామకంఅయ్యేవరకుఅహ్మద్‌విధుల్లో కొనసాగుతారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి : నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.జిల్లాఅధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం , 73, 74 వ రాజ్యాంగ సవరణ తీసుకురావడం జరిగిందని, రాజీవ్ గాంధీ బతికి ఉంటే పార్టీ పిరయింపుల చట్టం అమలులోకి వచ్చి ఉంటే రాజీకీయంలో నైతిక విలువలు ఉండేవి అని అన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పీసీసీ ఎస్టీ సెల్ సెక్రటరీ దేవుజ్య నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, అలంపూర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ మొగిలి సత్యారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ ,స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఖమర్ మియా,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, మైనారిటీ యూత్ అధ్యక్షులు ఇర్ఫాన్,సేవాదళ్ జానకి రాములు, మండల అధ్యక్షులు పెంటన్న, నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు రాగి వేణు, ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, పరుశరామ్, ఎండి బాబా, గంధం లక్ష్మయ్య, పాండు రావు, భాస్కర్, అబ్దుల్లా, జానంపేట నాగరాజు, సంజీవ్ సాగర్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, గడ్డం వినోద్, మహేశ్వర్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్, కొల్లాపూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి వహీద్, యాదయ్య, రాంబాబు, నాగవరం వెంకటేశ్వర్లు, రాజశేఖర్, కుమార్, ఎన్ ఎస్ యు ఐ చరణ్, రవి, సందీప్, కార్తీక్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సామాగ్రి చోరి కేసులో నిందితుల రిమాండ్



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ సామాగ్రి చోరిచేసిన సంఘటన పై నమోదైన కేసులో ఎట్టకేలకు పానగల్ పోలీసులు దొంగలను పట్టుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. పానగల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వేణు కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 27 రాత్రి పానగల్ విద్యుత్ ఉపకేంద్రంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ఎనిమిది మంది కలిసి సామాగ్రి చోరీ చేశారని సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానితులుగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోని విచారణ చేశామని తెలిపారు. చోరీ సమయంలో ఇద్దరితో పాటు మరో ఆరుగురు ఉన్నట్లు తెలడంతో ఐదుగురిని అదుపులోకి విచారణ చేయగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు, చోరీ సమయంలో దొంగలు వాడిన రెండు ఆటోలు, ఒక ద్విచక్ర వాహనంను స్వాదినం చేసుకున్నమన్నారు, చోరీ చేసిన సామాగ్రి రికవరీ చేశామని ఎస్సై వేణు తెలిపారు, ఏడుగురు దొంగలను రిమాండ్ కు తరలించామని ఒకరు పరారీలో ఉన్నాడని త్వరలోనే అతన్ని కూడా పట్టుకుంటామని ఎస్సై వేణు తెలిపారు.

## అమ్మ ఆరోగ్య పాఠశాలల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రసాద్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** లింగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, చైర్మన్ లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి అనురాధ లకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించాలి
- కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో యాసంగి 2023-24 వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయా లని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తో కలిసి రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల శాఖ,వ్యవసాయ శాఖ,సహకార శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,మార్కెటింగ్ శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోళ్లపై స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. దీంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉంది,ఇంకా ఎంత రావాల్సి ఉంది, ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్త య్యాయి,మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడ్ చేసుకునేందుకు ఎంత సమయం తీసుకుంటున్నారు. 100శాతం ఎప్పటివరకు పూర్తి చేస్తారని, రైతులకు సకాలం లో డబ్బులు అందుతున్నాయా, ఇంకా ఏమై నా ఇబ్బందులు ఉన్నాయా అని సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. అనంతరం స్పెష ల్ ఆఫీసర్ శృతి ఓజా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు సందర్శించి క్షేత్ర స్థాయి లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని, రైతులు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని అన్నారు. వర్షం కారణంగా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ లు అందు బాటు లో ఉంచాలని అన్నారు. ఈ నెలాఖరు లోగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు,ఇంకా ధాన్యం రాక ను మండలం లలో బట్టి ఐ.కె.పి ద్వారా 12,పి. ఏ.సి.ఎస్.ద్వారా 11 వరి ధాన్యం కొను కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.జిల్లాలో 3534 రైతుల నుండి 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 33.45 కోట్ల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. తొలుత మిడ్జిల్ మండలం రాణి పేట,మున్న నూరు గ్రామం లలో ఏర్పాటు చేసిన పి. ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం లను సందర్శించి ధాన్యం కొనుగోళ్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులతో మాట్లాడారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు,పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్,పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్,డి. సి. ఓ పద్మ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఐడిఎస్‌పి జిల్లా అధికారి యుగేందర్**





**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలె అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఐ డి ఎస్ పి జిల్లా అధికారి యుగేందర్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం జిల్లా అధికారులు వైద్య అధికారి శివకాంత్ ఆధ్వర్యంలో మండలంలోని ఆశా వర్కర్లను ఏఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్ లను ఇద్దరినీ ఒక టీం గా చేసి పోలీస్ స్టేషన్ నుండి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. ఫీవర్ ఉన్న ఇంటిలో పైరేత్రిమ్ కెమికల్స్ ని స్ప్రే చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణం లో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఆరోగ్యం కాపాడుకోవడానికి కాచివడ బోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయాలన్నారు. ఒక్కొక్క టీం 60 ఇండ్లను పరిశీలించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రమేష్ జానకిరామ్ హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్ దేవయ్య జంగయ్య గీత. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ స్మారక దినోత్సవం : డాక్టర్ కృష్ణ జిల్లా డిఎంహెచ్ఓ

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** హెచ్ఐవి, ఎయిడ్స్‌తో చనిపోయిన వారిని వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియజేసే సామాజిక బాధ్యత మన అందరిపై ఉందని. జిల్లా డిఎంహెచ్ఓ తెలిపారు.ప్రతి సంవత్సరం మహబూబ్ నాగర్ జిల్లా కేంద్రంలో మే మూడవ ఆదివారం నిర్వహించుకునే అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినం కార్యక్రమంలో ఈ సందర్భంగా వివరిస్తూ సమాజములో హెచ్ఐవి, ఎయిడ్స్ వలన కలిగే శారీరక, సామాజిక ఆర్థిక నష్టాలపై అవగాహన కలిగి, వ్యాధి వచ్చిన తర్వాత బాధ పడేకంటే ఎయిడ్స్ బారిన పడకుండా జీవిద్దామని సూచించారు. క్యాండిల్స్ లైట్ డే అనేది హెచ్ ఐవి, ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి, ఒక ఆశ కిరణంగా పనిచేయడానికి ఉద్దేశించబడిందని, వీరు వివక్షను ఎదుర్కొని శక్తి వంతులుగా, గౌరప్రదమైన జీవితం సమాజములో గడపటానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. చేయి చేయి కలిపి సామాజిక బాధ్యతతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు హెచ్ ఐవి ఎయిడ్స్ రహిత సమాజంగా మరెందుకు బాగా ఉపకరిస్తుందని ఎయిడ్స్ తో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ, ఎయిడ్స్ తో. జీవిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులు పడే బాధను నయం చేయాలని ఆసిస్తూ జిల్లా కేంద్రం లోని అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా.డాక్టర్ కృష్ణ డిఎంహెచ్ఓ. %ణతీ%. జరీనా ప్రోగ్రాం ఆఫీసర్స్ . మరియు ఏఐడీఎస్. మరియు లియోరేసి. తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**- ధారారంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ వర్ధంతి**



**లింగాల, మేజర్ న్యూస్:** సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు,అనేక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన మేధావి, రాజకీయ వేత్త మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అచ్చంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు.మంగళవారం దారారం గ్రామంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటించాలని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, దేశానికి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మహిళ నాయకురాలు రేష్మ బేగం, నాయకులు జిల్లెల్ల రాములు, శానవాజ్ ఖాన్, లింగారెడ్డి, రాకేష్, సదానందం గౌడ్, జమ్మల శ్రీకాంత్, సంతు యాదవ్, దున్న సురేష్, శివ, కరణ్, నవీన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్నికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని,ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి,అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బ్రతికిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్. మద్దిలేటి. నరసింహ. నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని భారతదేశానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఆకర్షణ వరకు దేశం కోసం బతికిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం నాయకులు కపిల వాయి శేఖర్,మైనార్టీ నాయకులు గౌస్ బాష, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ కౌన్సిలర్స్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ, భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతి పిన్న వయస్కుడని, శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో ఐటీ విప్లవాన్ని తెచ్చి ప్రపంచంలోనే 10 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు గలిగిన దేశంగా నిలిపి, “21వ శతాబ్దపు భారతదేశ వాస్తుశిల్పి”గా కీర్తించబడ్డారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మున్సిపల్ కౌన్సిలర్స్, సోషల్ మీడియా కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**రేవల్లి మేజర్‌న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం జరపడం జరిగింది. మండల అధ్యక్షులు వాడల పర్వతాలు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ భారతదేశ 6వ ప్రధానమంత్రిగా ఉన్నారని, ఆయన1984, అక్టోబరు 31న తన తల్లి ఇందిరా గాంధీ మరణంతో భారతదేశ ప్రధానమంత్రిగా అయ్యారని, రాజీవ్ గాంధీ 1989, డిసెంబరు 2 న జరిగిన సాధారణ ఎన్నికలలో పరాజయం పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానమంత్రి పదవి నిర్వహించినవారిలో అతి పిన్న వయస్కుడు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) 1991 మే 21 చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. ఇతని వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, కృష్ణ, సుధాకర్, వెంకట్ స్వామి, బాలయ్య వెంకటయ్య, షఫీ అజీమ్ పల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతిని మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలే అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు కంప్యూటర్ రంగంలో ఆధునీకరణ తీసుకొచ్చిన ఘనత ఆయనది అని కొనియాడారు మే 21న ఉగ్రవాద వ్యతిరేక దినాన్ని పాటించాలని కోరారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు శివన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి బాల పీరు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జానకిరామ్ ఫోటోలు శీను ఉప్పరి యాదగిరి శ్రీనివాసచారి గాజుల కోదండం ఉప్పరి వెంకటమ్మ తదితరులున్నారు

**నివాళులర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ .మధుసూదన్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి**

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన











దేవరకద్ర ఎమ్మెల్యే ,మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకొని, వారి సేవలను కొనియాడిన జిఎంఆర్. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని, ఆయన మహానీయులు అని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు యం .రాఘవేందర్ రెడ్డి, శివకుమార్, రాజశేఖర్, చెన్నకేశవులు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**– వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆధునిక భారత నిర్మాత, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వనపర్తి పట్టణ కేంద్రంలోని వృద్ధాశ్రమంలో మాజీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి ) సభ్యుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు ,బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బ్రహ్మం,పట్టణ కాంగ్రెస్ సీనియర్ ముఖ్యనాయకులు పూజారి వెంకటస్వామి, సత్యనారాయణ, మన్యం, గాంధీ, హరీష్, షకీల్ , తదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం**

**కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు రమేష్**

**రాజాపూర్, మేజర్‌న్యూస్:** దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేందుకు రాజీవ్ గాంధీ కీలక నిర్ణయాలను తీసుకున్నారన్నారని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ పేర్కొన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాజాపూర్ ముఖ్య కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోనెల రమేష్











మాట్లాడుతూ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా దేశ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నేడు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఈ స్థాయిలో పురోగమిస్తుంది అంటే దానికి రాజీవ్ గాంధీ సేవలే నిదర్శనం అని అన్నారు. రాజకీయాల్లో ఎంతో విలువలు పాటించేవారని ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ కు ఎంతో గౌరవం ఇచ్చేవారని దేశ అభివృద్ధిలో ప్రతిపక్షాల పాత్ర ఉండాలన్న దృక్పథంతో ఆయన సేవలు పొందే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొనసాగించాలని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల అడుగుజాడలలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీల ఆశీస్సులతో ప్రజాపాలన కొనసాగుతుందని ఈ సందర్భంగా గోనెల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజాపూర్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు నజీర్ బేగ్, రాజాపూర్ మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్, మహేందర్ నాయక్, శ్రీశైలం, వినోద్ నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

## • జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



పరిగి, మేజర్ న్యూస్ (మే 21): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పరిగి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-1, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల, సయ్యద్ మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపడుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ఉండాలని అదేవిధంగా వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సయ్యద్ మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడను పెంచేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులకు సూచించారు. పరిగి పట్టణ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంలో ఏకరూప దుస్తులను ( యూనిఫామ్ )తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ నారాయణ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా దుస్తులను తయారు చేయాలని వారికి సూచించారు. దుస్తుల తయారీలో కూడా నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మండల తహసిల్దార్ ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మండల విద్యాధికారి హరిష్ చంద్ర, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్. గోపాల్ , కృష్ణారెడ్డి, రుక్మిణి సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



# ప్రజల సంరక్షణ కొరకే కాలనీలలో కామ్యూనిటి కాంటాక్ట్ తనిఖీలు

## • వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



కార్డెన్ సర్చ్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ ( మే 21): ప్రజల సంరక్షణ కొరకు కాలనీలలో కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహిస్తున్నామని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో కామ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గృహకల్ప లోని అనుమానస్ప దమైన వ్యక్తులు, పరిసరాలు మరియు సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఇట్టి తనిఖీలలో 43 ద్వి చక్ర వాహనాలు, 03 ఆటోలు,4 నాలుగు చక్రాల వాహనాలను సిజ్ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల సంరక్షణ కొరకే కాలనీ లలో కామ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి భయబ్రాంతులకు గురికావద్దు,ప్రజలు నివసించే చుట్టూ ప్రక్కల ఉన్న పరిసరాలను, నివసించే మనషుల గురించి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూండాలని, ఎవరిపైన అయినా ఏదైనా అనుమానం కల్గితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. సిజ్ చేసిన వాహనాల యజమానులు వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో వాహనాలకు సంబందించిన సరైన పత్రాలను చూపించి తీసుకొని వెళ్ళవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ సిఐ ఏ.నాగరాజు, దారుర్ సీఐ రామకృష్ణ, మోమిన్ పేట్ సిఐ ఆంజనేయులు, వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని 5మంది ఎస్సైలు అరవింద్, శ్రీశైలం, ప్రవంతి, సత్యనారాయణ, వికారాబాద్ సబ్ డివిజన్ అధికారులు మరియు క్యూఆర్టి సిబ్బంది మొత్తం 77 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ మండల్ జాయింట్ జనరల్ సెక్రటరీగా ఎండి జహంగీర్ ఎంపిక

### ఎమ్మెల్యే చేతుల మీదుగా నియమాక పత్రం అందజేత

యాచారం మేజర్ న్యూస్ ( మే 21): మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన ఎంపీ జహంగీర్ ను యూత్ కాంగ్రెస్ పార్టీ మండల జైంట్ జనరల్ సెక్రటరీగా ఎంపిక చేశారు. మంగళవారం తొర్రూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే. పార్లమెంటు ఎన్నికలకు నిరంతరం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయని అన్నారు. ఏ కార్యకర్త కూడా అధైర్య పడుద్దని భరోసా ఇచ్చారు.
ఎండి జాంగిర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చిన్నతనం నుండి కష్టపడి పని చేశాను. చింతపట్ల గ్రామ జనరల్ సెక్రటరీగా పదవి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ పని చెప్పినా నిస్వార్థంతో పని చేశానని తెలిపారు. అందుకే నా



కష్టాన్ని గుర్తించి యూత్ మండల్ జనరల్ సెక్రటరీగా ఎంపిక చేయడంలో సహకరించిన నాయకులు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు. బాలశివుడు . జగన్ మోహన్ రెడ్డి .పాండురంగారెడ్డి. వెంకట్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్. గులాం అక్బర్. వరికుప్పల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు

## • మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కుటుంబం



స్పీకర్ ను కలిసిన
డాక్టర్ సంపత్ దంపతులు

తాండూరు మేజర్ న్యూస్ (మే 21): తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మంగళవారం నాడు తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నగరంలోని స్పీకర్ ప్రసాద్ కుమార్ నివాసానికి వెళ్లి కలిశారు. డాక్టర్ సంపత్ తన సతీమణి ఇన రాష్ట ఓ బి సి కన్వీనర్ శ్రీమతి సునీత సంపత్‌తో పాటు వారి కూతురైన డాక్టర్ ప్రజ్వ లిత తో కలిసి స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పూల బొక్కే అందజేశారు. రాజకీయ అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది స్పీకర్ ప్రసాద్ కుమార్ తో డాక్టర్ సంపత్ కుమార్ కు మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నాయి.

# చెట్ల కొమ్మల నడుమ విద్యుత్ వైర్ల సమస్యతో బీజేఎంసీ హిమగిరినగర్ కాలనీవాసుల ఇక్కట్లు



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో ప్రమాదకరంగా చెట్ల కొమ్మల నడుమ ఉన్న విద్యుత్ వైర్ల సమస్యతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభం, వైర్ల మధ్యలో నుంచి చెట్ల కొమ్మలను తొలగించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. నివాసాల మధ్యలో ఈ వైర్లు ఉండటం ద్వారా చెట్ల కొమ్మలు ఈదురు గాలులకు ఊగుతున్నప్పుడు మంటలు ఏర్పడి వాటి నిప్పురవ్వలు ఇళ్లల్లో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక లైన్‌మెన్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిద్రమత్తును వీడి చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి
నివాళ్ళు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మే 21): మహేశ్వరం మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ శాఖ అధ్యక్షుడు అల్లే కుమార్ మాట్లాడుతూ..భారత దేశాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిదని అన్నారు. ఐటి రంగానికి పునాదు చేసి దూరదర్శి,మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక

### - నివాళులు అర్పించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సరితమ్మ మాట్లాడుతూ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని,ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి,అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బ్రతికిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,మహేష్, జనార్ధన్, నాగ శంకర్, స్వామి నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్,గువ్వల గోపాల్, ఉప్పేరు సుబాస్, బ్రహ్మానంద రెడ్డి, కరాటే సత్యం, కీఫాయిత్,మ్యడం రామకృష్ణ, షాష,రాము యాదవ్, కమ్మరి రాము, మేస్త్రీ కృష్ణ, నాగరాజు, గంజి రాము తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాటశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బెస్ట్ అవైలబుల్ పాటశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లా నందు మొత్తం 5 ఖాళీలు ఉన్నాయని, జిల్లాకు చెందిన గిరిజన విద్యార్తులు మాత్రమే అర్హులు అని, అభ్యర్తుల నుండి ఈ నెల 21 నుండి జూన్ 6వ తేది సాయంత్రం 5గం. వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికీ రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల వారికీ రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. కుల దృవీకరణ పత్రం, ఆదాయ దృవీకరణ పత్రం, పుట్టిన తేది,స్వస్తలం సర్టిఫికెట్, పాటశాల బోనఫైడ్, ఆధార్ కార్డు, 2 పాస్ సైజ్ ఫోటోలు ఉండాలని చెప్పారు. ధ్రువీకరణ పత్రాలపై గెజిటెడ్ అధికారిచే తప్పనిసరిగా అటా స్టేషన్ చేయించాలన్నారు. ఏ ఒక్క సర్టిఫికేట్ లేకున్నా దరఖాస్తు ఫారంలు తిరస్కరించబడును. దరఖాస్తు ఫారంలు గిరిజన బాలుర వసతి గృహం గద్వాల్ నందు మరియు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం వనపర్తి %-% రూమ్ నెం.118 జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు లభించును. దరఖాస్తు చేసుకున్న అభ్యర్తులు దరఖాస్తు ఫారంలను గద్వాల్ బాలుర వసతి గృహం లేదా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం వనపర్తి %-% రూమ్ నెం.118 జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జూన్ 6వ తేది సా. 5గం. లోపు అందజేయాలని అన్నారు. ఇతర వివరములకు సెల్ నెం.6301358738, 83099183353 సంప్రదించగలరని తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి కృషి చేసిన ప్రధాని రాజీవ్ గాంధీ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశానికి రాజీవ్ గాంధీ ప్రధానిగా సేవలందించి ప్రజా సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి దేశ ప్రజలకు సుభిక్ష పాలన అందించారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో ఐటీ విప్లవాన్ని తెచ్చి ప్రపంచంలోనే 10 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు గలిగిన దేశంగా నిలిపి, " 21వ శతాబ్దపు భారతదేశ వాస్తుశిల్పి" గా కీర్తించబడ్డారని ఆయన కొనియాడారు. భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతి పిన్న వయస్కుడని, శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడని ఆయన గుర్తు చేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల పనితీరు పరిశీలించిన కేంద్ర బృందం






**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మంగళవారం కేంద్రం నుంచి వచ్చినస్టడీ టూర్ బృందంలోని ఆరుగురు కేంద్ర ప్రభుత్వ ఏఎస్ ఓల బృందం కార్యాలయాల పనితీరును పరిశీలించినట్లు ఎంపీడీవో తెలిపారు. విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పోలీస్ శాఖ, అబ్కారీ శాఖ, వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల, బిసి సాంఘిక సంక్షేమ హాస్టల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, లైబ్రరీ అధికారులను వారివారి కార్యాలయాల యందు ముఖాముఖీ కలిసి శాఖా పరమైన పథకాల అమలు, పనితీరు, నిధులు, ఆదాయ, వ్యయాలు, సంక్షేమ పథకాల అమలు, లోటుపాట్ల గురించి తెలుసుకున్నారు వారి వెంట తెలకపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, కే.వి. భాస్కర్, నజీర్, ఖాసీమ్, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

### - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మద్దిలేటి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఈనెల 24వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్‌సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మద్దిలేటి అన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం విద్యార్థులు 3978, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2156 మొత్తం విద్యార్థులు 6131 పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను లకు ఆదేశించారు. విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మెడికల్ హెల్త్ అసిస్టెంట్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, మధ్యాహ్నము రెండు గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 వరకు మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకూడదని ఆదేశించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీఈసీ మెంబర్స్ ప్రకాశం శెట్టి, శ్రీనివాసులు పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.

## రైతుల తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

### - జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నాగేష్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నాగేష్ అన్నారు. చిన్నంబావి మండలం వెలుగొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు ఎండిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని బయటి వ్యక్తులకు అమ్మవద్దని, రైతు తెచ్చిన ప్రతి ధాన్యం గింజ తో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులను ఆదేశించారు. హమాలీలను, కాంటాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారుల తప్పిదాలతో కృత్రిమ సమస్యలను సృష్టించొద్దని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం మద్దిలేటి, తాసిల్దార్ ఇక్బాల్, మండల మహిళా సమైక్య అధ్యక్షులు ఇందిరమ్మ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాములు, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

### - మిగిలిన ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగంగా మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. మంగళవారం వీపనగండ్ల మండలంలోని తూంకుంట, పానుగల్ మండలంలోని వెంగలాయపల్లి, చిన్నంబావి మండలంలోని చిన్నంబావి, వెల్గొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వేగంగా ట్యాబు ఎంట్రీ పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యంపై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456, 9440126456